క్లుప్తంగా

'మనువాద రాజ్యాంగం అమలు చేస్తున్నారు'


ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్ల గూడెం: భారత సమాజంలో అంటరాని కులాలను ఏర్పాటు చేసి గుడికి, బడికి, ఊరికి, నీటికి దూరంగా ఉంచిన వ్యవస్థ బ్రాహ్మణిజం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జెడ్పీసెంటర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట మనస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు సీనియర్ నాయకుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బహుజన హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం పోరాటం చేసిన క్రమంలో మనువాద రాజ్యాంగ విధానాలని ధ్వంసం చేయాలని సూచిస్తూ.. మనస్మృతి ప్రతులను తగలబెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గులగట్టు ఎల్లయ్య, గుమ్మడి కనకరాజు, దాసరి శ్రీనివాస్, తురక నాగేశ్వరరావు, పేరం మల్లయ్య, గాదరి బాబు, ఎర్ర బాలగంగాధర్, తలారి రాధాకృష్ణ, అమర్లపూడి పేతురు, ఫిరంగి రామస్వామి, పాగి వెంకన్న, దార సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ వద్ద నిరసన

నేలకొండపల్లి: మండలంలోని ఓ పెట్రోల్ బంక్ వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మండలంలోని భైరవునిపల్లికి చెందిన పోలంపల్లి సైదులు తన ట్రాక్టరులో బుధవారం పెట్రోల్ బంక్ వద్ద రూ.3,800 డీజిల్ పోయించాడు. పొలానికి వెళ్లి దుక్కి దున్నుతుండుగా మధ్యలోనే ఆగింది. మెకానిక్‌తో చూపించగా.. డీజిల్‌లో నీళ్లు వచ్చాయని గుర్తించారు. దీంతో కొందరు రైతులతో పెట్రోల్ బంక్ వద్ద ఆందోళన చేపట్టారు. సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధిత రైతు సైదులు తెలిపారు.

విజయవంతం చేయండి

ఖమ్మంసహకారనగర్: ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ రాష్ట్ర శాఖ గురువారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.విజయ్ పిలుపునిచ్చారు. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడారు. ఉద్యోగులు 15 రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వారి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తోందన్నారు. నాగేశ్వరరావు, వెంగళరావు, పాషా, ఉమాదేవి, సంధ్యారాణి, నాగిరెడ్డి, హనుమంతరావు, మల్లయ్య, నిర్మల, విజయ, పాషా, ఇస్మాయిల్, అనిల్, పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

తిరుమలాయపాలెం: న్యూడెమోక్రసీ ఐక్యత వాల్‌పోస్టర్లను బచ్చోడులో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేశ్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం చర్చల అనంతరం 2013 చీలిక తర్వాత అనేక విధాలుగా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీ ఇప్పుడు ఒకటవబోతోందనీ ఈ విలీన సభకు ముందస్తుగా ఈ నెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సకినాల వెంకన్న, ధారమళ్ల శంకర్, వంగూరి రవి, తురక కోటయ్య, గొర్రెపాటి వెంకన్న, మహేశ్, భగత్‌సింగ్, జానీ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప-2
వినోద	ముసాఫా
సాయిరాం	విడుదల-2
ఆదిత్య	పుష్ప-2
శ్రీనివాస	బచ్చలమల్లి
సినీగెలాక్సీ	యూఐ

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	3
వంకాయ	38		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	58	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	58	తోటకూర	3
దొండ	60		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	48		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		40
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	48		25
బీట్‌రూట్	48	-ఖమ్మం వ్యవసాయం	

ఘనంగా క్రిస్మస్

క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రైస్తవ మత పెద్దలు ఏసుక్రీస్తు జననానికి సంబంధించిన తంతును వివరించారు. ఆయన పుట్టిన సందర్భాన్ని వివరిస్తూ సందేశమిచ్చారు. పలు చర్చిల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంకా కొన్ని చర్చిల్లో పలువురికి వస్త్రాలు దానం చేశారు.

-సాక్షి నెట్‌వర్క్


క్రిస్మస్ ప్రార్థనల సందర్భంగా ప్రజలను ఆశీర్వదిస్తున్న మత పెద్దలు


సెయింట్ మేరీస్ చర్చి ముందు కోలాహలం


తిరుమలాయపాలెం: ఏలువారిగూడెంలో..


ఖమ్మంఅర్బన్: దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


ఖమ్మంగాంధీచౌక్: కేథడ్రల్ చర్చిలో..


కూసుమంచి: పాలేరులోని ప్యారిస్ చర్చిలో..


ఖమ్మంరూరల్: సందేశమిస్తున్న బిషప్ ప్రకాష్


నేలకొండపల్లి: మంగాపురంతండాలో..


కామేపల్లి: కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్


ఖమ్మంరూరల్: ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు


పాటలు ఆలపిస్తున్న మహిళలు


వైరా రోడ్ చర్చిలో ప్రార్థన చేస్తున్న బిషప్


బైబిల్ చదువుతున్న యువతులు

దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న చంద్రమోహన్

ఖమ్మంమామిళ్లగూడెం: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలోని ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థులతోపాటు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, సాధినేని జనార్దన్‌రావు, సూర్యప్రకాశరావు, గోవర్ధన్‌రావు, శ్రీహరి, సత్యనారాయణరెడ్డి, కేదాసు నరసయ్య, జల్లా వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, కుటుంబరావు, సుధాకర్, జాన్ పుల్లయ్య, కాలిబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె


శిబిరం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రార్థన చేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని కలిసి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో షేక్ మహబూబ్ పాషా, అనిల్, నిర్మల, విజయలక్ష్మి ఇస్మాయిల్, సాంబశివరావు, కష్ణప్రసాద్, సురేశ్, సాంబశివ, రామన్న, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి శత జయంతి


ఖమ్మంమామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు


నేలకొండపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: దివంగత మాజీ ప్రధాని, అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతిని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యామ్ రాథోడ్, మందా సరస్వతి, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, వెంకటనారాయణయాదవ్, అనంత ఉపేందర్‌గౌడ్, చావాకిరణ్, రవి రాథోడ్, దొంతు జ్వాలానరసింహారావు, యార్లగడ్డ రాఘవ, తాజ్‌నోత్ భద్రం, పిల్లలమర్రి వెంకట్, రేఖ సత్యనారాయణయాదవ్, కొండ శ్యామ్, అంకతి పాపారావు, ఆచంటి కోటేశ్వరరావు, మోహన్ నాయక్, రుద్రగాని మాధవ్, శ్రీనివాసరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: మండల కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం పాపారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవికుమార్, పాగర్తి సుధాకర్, భువనాసి దుర్గారావు, షేక్ షర్ఫుద్దీన్, కృష్ణారావు, సయ్యద్ మోహినుద్దీన్, గోవిందరావు, వెంకటరమణ, గెల్లా సాయి, కాళంగి వెంకటేశ్వర్లు, హర్షకుమార్, భూలక్ష్మి, సతీశ్, విజయ్, రమేశ్, వెంకటరెడ్డి, పిట్టల సూరిబాబు, తేజావత్ నాగరాజు పాల్గొన్నారు.


కూసుమంచి: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కూసుమంచిలో..

కూసుమంచి: దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ హోదాల్లో ఆయన భారతదేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి నరేశ్, నాయకులు మహేందర్ నాయక్, శంకర్, చింటూ, వెంకన్న పాల్గొన్నారు.

సీపీఐ నేత మృతికి నివాళి


నివాళులర్పిస్తున్న బాగం హేమంతరావు

ఖమ్మంమయూరిసెంటర్/కామేపల్లి: సీపీఐ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఏపూరి బ్రహ్మం (75) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. సింగరేణి ఉద్యోగిగా, ట్రేడ్ యూనియన్, సీపీఐ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా పనిచేశారు. బ్రహ్మానికి భార్య, కుమార్తె ఉన్నారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, తాటి నిర్మల తదితరులు ఆయ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా, కామేపల్లి మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బిల్లుల చెల్లింపులో ఆదర్శం


బిల్లులు వసూలు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్, బండిపాడు, రుక్కితండా, రాయిగూడెం గ్రామాల్లోని రైతులు తమ వ్యవసాయ విద్యుత్ బిల్లులను ఒకే రోజు చెల్లించి ఆదర్శంగా నిలిచారని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం విద్యుత్ సిబ్బంది బిల్లుల వసూళ్లకు రాగా.. ఆయా గ్రామాల్లో 245 మోటార్లకు సంబంధించి విద్యుత్ బిల్లు రూ.1,35,000 నగదును చెల్లించారని తెలిపారు. మిగతా గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులను చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ ఆశీర్వాదం, భద్రు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి బ్రాహ్మణ సంఘం నివాళి


నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖమ్మంమామిళ్లగూడెం: బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు, తెలంగాణ రిటైర్డు ఎంప్లాయీస్ నగర యూనియన్ అధ్యక్షుడు మారంరాజు రాధాకృష్ణారావు సతీమణి లక్ష్మి మృతికి బ్రాహ్మణ సంఘంతోపాటు పురోహిత సంఘం, జిల్లా సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘం బాధ్యులు సంతాపం తెలిపారు. బుధవారం ఖమ్మం మామిళ్లగూడెంలో ఆమె మృతదేహాన్ని సందర్శించిన డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, కల్యాణం కృష్ణయ్య, సుబ్బయ్య, తాళూరి వేణు, రామస్వామి, రమేశ్, హనుమంతరావు, జనార్దన్‌రావు నివాళులర్పించారు. మాటూరి లక్ష్మినారాయణ, పర్చా రంగారావు, ముదుంబై శ్రీకాంత్, వాసు, భైరవభట్ల రామకృష్ణ, చాగంటి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న విక్రమ్, తిరుపతిరావు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం బైపాస్ రోడ్ టేకులపల్లి బ్రిడ్జి వద్ద శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి కొందరు స్థానికులను బెదిరిస్తున్నారని, వెంటనే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్, ఖానాపూరం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు డిమాండ్ చేశారు. బుధవారం శ్మశాన వాటిక స్థలాన్ని పార్టీ ఖానాపూరం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. యాభై ఏళ్లుగా ఇక్కడ శ్మశాన వాటిక ఉందని, ఇప్పుడు ఎవరో కొందరు వచ్చి నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ సమస్యపై ప్రజలు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు దృష్టి పెట్టలేదని విమర్శించారు. గూండాలు, రౌడీషీటర్లు వచ్చి బెదిరింపులకు పాల్పడితే తమ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిన్నింటి రమ్య, జబ్బార్, నవీన్‌రెడ్డి, మీరా, పోతురాజు వెంకటి పాల్గొన్నారు.

బచ్చోడును మండలం చేయండి..


వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం: బచ్చోడుని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో ఎన్నో కొత్త మండలాలు, జిల్లాలు ఏర్పడ్డాయని అదే క్రమంలో తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామాన్ని కూడా నూతన మండలం చేయాలని పదేళ్లుగా ప్రజా పోరాటాలు చేస్తున్నా ఇంతవరకు పట్టించుకోలేదని అఖిలపక్ష నాయకులు జక్కుల యాదగిరి, బింగి రమేశ్, తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా 18 గ్రామ పంచాయతీ తీర్మానాలు, 8 ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలను వినతిపత్రంతోపాటు అందించారు.

ఫుట్‌పాత్ కనపడక నడకయాతన

- రోడ్లపై నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాదచారులు
- రహదారులపైనే వాహనాల పార్కింగ్
- రూ.కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యం


ఫుట్‌పాత్‌పై నడవకుండా అడ్డంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఖమ్మంమయూరిసెంటర్: రోజురోజుకు వాణిజ్య, వ్యాపార సంస్థలతోపాటు ఇతర రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న ఖమ్మం నగరంలో పాదచారులు నడిచేందుకు వీలు లేకుండాపోతోంది. ఒక పక్క పెరిగిన ట్రాఫిక్, మరో పక్క రోడ్ల వెంట వాహనాల పార్కింగ్, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలతో పాదచారులు రోడ్ల వెంట నడవలేని స్థితి ఉంది. నగరంలోని ప్రధాన రహదారుల వెంట కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఫుట్‌పాత్‌లను దుకాణాలు, హోటళ్లు, ప్రైవేట్ కార్యాలయాల నిర్వాహకులు ఆక్రమించి, తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక కమర్షియల్ భవనాలకు సంబంధించిన సెల్లార్‌లను ఇతర అవసరాలకు వినియోగిస్తుండటంతో వారి వాహనాలను రోడ్ల వెంట పార్క్ చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

కోట్ల రూపాయలు ఖర్చు చేసినా..

నగరంలోని వైరా రోడ్డులో జెడ్పీ సెంటర్ నుంచి ఇల్లెందు క్రాస్‌రోడ్డు వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా, ఇతర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను నిర్మించారు. ఆధునిక హంగులతో కోట్ల రూపాయలను ఖర్చు చేసి వీటిని నిర్మించారు. అయితే వీటిని పాదచారులు నడిచేందుకే వినియోగించాల్సి ఉన్నా.. అందుకు విరుద్ధంగా ఆక్రమణలు చేసి వ్యాపారులు తమ అవసరాలకు వినియోగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై అదనపు నిర్మాణాలు చేయడం, ఫ్లెక్సీలను అడ్డంగా కట్టడం, వాహనాలను నిలపడం చేస్తున్నారు. దీంతో ఇవి పాదచారుల అవసరాలను తీర్చడం పోయి వ్యాపారులకు అనుకూలంగా మారాయనే విమర్శలు ఉన్నాయి.

నడిరోడ్డుపైనే వాహనాలు..


ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన ఓ వ్యాపార సంస్థ

నగరంలోని వైరారోడ్, జెడ్పీసెంటర్, ఇల్లెందు క్రాస్ రోడ్, రోటరీనగర్, మమతరోడ్, బస్‌డిపోరోడ్, నెహ్రూనగర్, మున్సిపాలిటీరోడ్, కస్బాబజార్, కమాన్‌బజార్, రైల్వేస్టేషన్ రోడ్, చర్చి కాంపౌండ్, కాల్వొడ్డు, పీఎస్ఆర్ రోడ్, గాంధీచౌక్ తదితర ప్రాంతాల్లో వాణిజ్య, వ్యాపార సంస్థల భవనాలు, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, సినిమా థియేటర్లు, ఉన్నాయి. ఈ ప్రాంతాలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. రోజుకు 50 నుంచి 70 వేల మంది ఆయా ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తుంటారు. దీంతోపాటు నగరంలో ఉద్యోగాల రీత్యా, పిల్లల చదువుల కోసం స్థిరపడి కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లి వచ్చే వారు ఉన్నారు. అయితే ఆయా దుకాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, ఇతర కమర్షియల్ భవనాలకు సెల్లార్లు సైతం లేకపోవడం, ఉన్నవాటిల్లో వారి వ్యాపారాలకే వినియోగిస్తుండటంతో అక్కడికి వచ్చిన వారు తమ వాహనాలను రోడ్లపైనే వదిలి కార్యకలాపాలకు వెళ్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనాలపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకు మార్గాల్లో రోడ్లపైనే కార్లను సైతం పార్కింగ్ చేసి ఉంచుతున్నారు.

ఆక్రమణలను తొలగించాలి



నగరంలో పాదచారులు నడిచేందుకు ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారులు తమ అవసరాలకు వినియోగిస్తున్నారు. ఫుట్‌పాత్‌లు ఉన్న ప్రాంతాల్లో పాదచారులు నడిచేందుకు వీలుగా ఉంచాలి. అధికారులు ఫుట్‌పాత్‌లపై నిర్మాణాలను, పార్క్ చేసిన వాహనాలను తొలగించాలి.

-టి.రాకేశ్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి